---

పల్లవి: భలే తాత మన బాపూజీ బాలల తాత బాపూజీ

బోసినవ్వుల బాపూజీ  చిన్నీ పిలక బాపూజీ ||2||

కులమత భేదం వలదన్నాడు కలిసి బ్రతికితే బలమన్నాడు

మానవులంతా ఒకటన్నాడు మనలో జీవం పోశాడూ ||పల్లవి||

నడుం బిగించి లేచాడూ అడుగు ముందుకు వేశాడు

కదం తొక్కుతూ కదిలాడు దేశం దేశం కదిలింది

గజగజ లాడెను సామ్రాజ్యం మనకు లభించెను స్వరాజ్యం ||పల్లవి||

సత్యాహింసలే శాంతి మార్గమని జగతికి జ్యోతిని చూపించాడు

మానవధర్మం బోధించాడు మహాత్ముడై ఇలా వెలిశాడు ||పల్లవి||

www.telugulyrics.org